

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.148	215	244
సూర్యాపేట	రూ.165	230	260
నల్లగొండ	రూ.148	215	244

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.0 । కనిష్ఠం 23.6

మూడోసారి బరిలోకి

- భువనగిరి నుంచి మాజీ ఎంపీ బూరకు ఛాన్స్
- పుట్టినరోజు బహుమతిగా ఎంపీ టికెట్
- పార్టీ మార్పుతో కలిసొచ్చిన అవకాశం
- బంగారు భువనగిరిగా మారుస్తా: మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



యాదాద్రి, మార్చి 2(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం విడుదల చేసింది. ఊహించినట్టుగా తొలిజాబితాలోనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌కు పోటీ చేసే అవకాశం కల్పించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో వైద్యుల సంఘాల జేఏసీ తరఫున పలు ఆందోళనలు చేపట్టిన నర్సయ్యగౌడ్‌ను ఉద్యమకారుడిగా గుర్తించి 2014లో బీఆర్ఎస్ అధిష్ఠానం భువనగిరి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించింది. 2014లో భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై పోటీ చేసి గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో మాజీ మంత్రి, ప్రస్తుతం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బీజేపీ అధిష్ఠానం తొలిజాబితాలో ప్రకటించిన తొమ్మిది స్థానాలను అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. భువనగిరి నియోజకవర్గం సెమీ అర్బన్, గ్రామీణప్రాంతాల్తో కూడి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో విజయం సాధించేందుకు అధికంగా అవకాశాలు ఉంటాయని భావించి, బలమైన సామాజిక వర్గం నేతను అభ్యర్థిగా ఎంపిక చేసినట్టుగా తెలుస్తోంది. భువనగిరి నియోజకవర్గం మొత్తం ఐదు జిల్లాల పరిధిలో ఉంటుంది. యాదాద్రి భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలు పూర్తిస్థాయిలో, అదేవిధంగా నకిరేకల్, తుంగతుర్తి, మునుగోడు నియోజకవర్గాలు పాక్షికంగా(నల్లగొండ, సూర్యాపేటజిల్లాల పరిధిలో) ఉంటాయి. రంగారెడ్డిజిల్లాలోని ఇబ్రహీంపట్నం, జనగాం జిల్లాలోని జనగాం అసెంబ్లీ నియోజవర్గాలు ఉన్నాయి. అయితే బూర నర్సయ్యగౌడ్ గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవంతో పాటు గతఎన్నికల్లోనూ పోటీ చేశారు. రెండు దఫాలుగా ఎంపీగా పోటీలో ఉన్నందున ఆయన అనుభవం ఈ ఎన్నికల్లో ఉపయోగపడుతుందని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది.

పార్టీ మార్పుతో కలిసొచ్చిన అవకాశం...

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరడంతో ఎంపీగా పోటీ చేసే అవకాశం కలిసొచ్చింది. కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఈ క్రమంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నిక సమయంలో రాజకీయంగా భారీగా వలసలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్, బీజేపీలు ఇతర పార్టీల్లోని సీనియర్ నేతలతో పాటు ప్రజాప్రతినిధులను చేర్చుకునేందుకు నిమగ్నమయ్యాయి. ఈ ఎన్నికను ఇరుపార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. మునుగోడు నియోజకవర్గంలో గౌడ సామాజిక వర్గ ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈనేపథ్యంలో అప్పటికే బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానంతో పాటు అప్పటి జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీ‌శ్‌రెడ్డితో అంటీముంటనట్టుగా ఉండటంతోపాటు...పలుమార్లు సొంత పార్టీ నేతలపై బూర నర్సయ్యగౌడ్ విమర్శలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించింది. రానున్న ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తే తాను బీజేపీ చేరుతానని అధిష్ఠానంతో చర్చలు జరిపారు. ఎంపీగా సీటు కేటాయించేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నాలు చేస్తామని పార్టీ రాష్ట్ర నేతలు హామీ ఇవ్వడంతో ఆయన బీజేపీ గూటికి చేరారు. అప్పటి నుంచి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పలుకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందరూ ఊహించిన విధంగానే బూర నర్సయ్యగౌడ్‌కు ఎంపీ టికెట్ ఖరారు చేసింది.

పుట్టిన రోజు కానుకగా ఎంపీ టికెట్...

మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ శనివారం భువనగిరిలో తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భువనగిరి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పార్టీలకు అతీతంగా అందరినీ ఆహ్వానించారు. లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, జనగాం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు చెందిన పార్టీ శ్రేణులు కదలొచ్చారు. అధిష్ఠానం కూడా ఊహించినట్టుగానే బూర పుట్టిన రోజునే తొలిజాబితాను ప్రకటించింది. ఒక రకంగా బీజేపీ అధిష్ఠానం ఎంపీ టికెట్ తొలిజాబితాలోనే ప్రకటించడంపై పుట్టినరోజు కానుకగా పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈసందర్భంగా ఆయన అనుచరులు పెద్దఎత్తున ఆనందం వ్యక్తం చేశారు.


బంగారు భువనగిరిగా మారుస్తా:

లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిపిస్తే బంగారు భువనగిరిగా మారుస్తానని బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. తాను గతంలో ఎంపీగా పనిచేసిన సందర్భంలో రూ.9వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. కేంద్రంలో మోదీ సహకారంతో మరిన్ని నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీగా ఉన్నప్పుడే ఎయిమ్స్, ఎంఎంటీఎస్, కేంద్రీయ విద్యాలయ వంటి ఎన్నో సంస్థలు నెలకొల్పేందుకు కృషిచేశానని తెలిపారు.నియోజకవర్గం ప్రజల అండదండలతోపాటు బీజేపీ జాతీయ,రాష్ట్ర నేతల సహకారంతో తనకు ఎంపీ టికెట్ లభించిందని, తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

\- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధి మొత్తాన్ని కలుపుతూ హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆలోచనలు కార్యరూపం దాలిస్తే జిల్లా సమగ్ర స్వరూపం మారనుంది. హెచ్ఎండీఏ పరిధిలోని ఏడు కార్పొరేషన్లు, 30మునిసిపాలిటీలను విలీనం చేస్తూ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటుకు కసరత్తు చేయాలని సీఎం ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు కార్యాచరణ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆర్ఆర్ఆర్ పరిధిలోకి రానున్న మండలాలన్నింటినీ హెచ్ఎండీఏలో చేర్చాలని ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలతో జిల్లాలోని మరో మూడు మండలాలు హెచ్ఎండీఏ పరిధిలోకి పరిధిలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

\- భువనగిరి టౌన్



గ్రేటర్ సిటీ.. దిశగా

- సీఎం ఆదేశాలతో కార్యాచరణపై అధికారుల అధ్యయనం
- యాదాద్రి జిల్లాలో 40శాతం పైగా హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ పరిధిలోకి
- మారనున్న ప్రజా ప్రతినిధుల భవితవ్యం



ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాలిస్తే వచ్చే 2025 నాటికి జిల్లాలో సుమారు 40శాతం గ్రేటర్ పరిధిలోకి వెళ్లనుంది. హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌పై జరుగుతున్న ప్రచారం చర్చనీయాంశమైంది. హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని పురపాలక శాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకు హెచ్ఎండీఏ పరిధిలోని కార్పొరేష న్లు,మునిసిపాలిటీలను విలీనం చేసే సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలించనున్నారు. న్యాయపరమైన సమస్యల ను అధిగమించేందుకు ప్రస్తుత మునిసిపల్ కౌన్సిల్ కాలపరిమితి ముగిశాక హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు, మునిసిపాలిటీల విలీనం పూర్తవుతుంది. ప్రస్తుత మునిసిపల్ కౌన్సిల్‌ల గడువు డిసెంబరు 2024 నాటికి ము గియనుంది. ఈ మేరకు జిల్లాలోని భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్ మునిసిపాలిటీలు హైదరాబాద్ గ్రేటర్ సిటీ కా ర్పొరేషన్‌లో విలీనం అవుతాయి. దీంతో మునిసిపాలిటీలు తెరమరుగవుతాయి. ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను హెచ్ఎండీఏ పరిధి అంతటికీ విస్తరిస్తూ దేశ రాజధాని ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఏకైక హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా కొనసాగించాలా లేక తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ హైదరాబాద్‌గా నాలుగు కార్పొరేషన్‌గా విభజించే అంశంపైనా మునిసిపల్ అధికారుల బృందం అధ్యయనం చేయనుంది. ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండనున్నప్పటికీ జిల్లాలోని 3 మునిసిపాలిటీలు మాత్రం చరిత్రకే పరిమితం అయ్యే అవకాశాలు ఉండనున్నాయి.

ఏం జరుగుతుందంటే...

ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో భువనగిరి, చౌటుప్పల్, బీబీనగర్, పోచంపల్లి, బొమ్మలరామారం మండలాలు ఉన్నాయి. రీజనల్ రింగ్ రోడ్ పరిధిలోకి రానున్న ప్రాంతాలన్నింటినీ హెచ్ఎండీఏలోకి చేర్చాలని ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం కొత్తగా తుర్కపల్లి, యాదగిరిగుట్ట, వలిగొండ మండలాలు హెచ్ఎండీఏ జాబితాలో చేరనున్నాయి. దీంతో జిల్లాలోని 15 మండలాల్లో 8 హెచ్ఎండీఏ పరిధిలోకి వెళ్తాయి. అయితే ప్రభుత్వం సంకల్పిస్తున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌లో ప్రాథమికంగా భువనగిరి, చౌటుప్పల్, పోచంపల్లి మునిసిపాలిటీలను విలీనం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ భౌగోళికంగా ప్రస్తుత జీహెచ్ఎంసీతో ఆ 3 మునిసిపాలిటీలకు ఎలాంటి అనుసంధానం లేకపోగా జిల్లా పరిధిలో కూడా ఆ 3 పట్టణాల మధ్య కూడా కిలోమీటర్ల కొద్ది దూరం ఉంది. దీంతో కేవలం 3 పట్టణాలను మాత్రమే గ్రేటర్ సిటీ పరిధిలో చేరిస్తే పాలనలోనూ, పౌర సేవలు అందించడంలోనూ నూతన ఇబ్బందులు ఎదురుకానున్నాయి. మరోవాదన ప్రకారం పట్టణా లు, గ్రామాలతో నిమిత్తం లేకుండా హెచ్ఎండీఏ పరిధినంతటినీ నూతనంగా ఏర్పాటు చేసే హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ లోనే విలీనం చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.దీంతో జిల్లాలోని 8 మండలాలు, 3 మునిసిపాలిటీలు గ్రేటర్ సిటీ పరిధిలోకి వెళ్లే గ్రామాలు గ్రేటర్‌లో భాగం కానున్నాయి.

ఆదాయం పెంపు.. మౌలిక వసతుల కల్పన

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరులలో ప్రధానమైనది స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగితేనే రిజిస్ట్రేషన్ల రూపకంలో ప్రభుత్వానికి భారీ ఆదాయం లభిస్తుంది. కానీ పలు కారణాలతో ఇటీవల హైదరాబాద్ నగరం పరిసరాలతో పాటు రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారం తగ్గినట్లు అధికారులు పేర్కొంటున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించే లక్ష్యంతో హైదరాబాద్ నగర పరిధిని విస్తరించేందుకు రూపొందిస్తున్న ప్రణాళికలో భాగంగానే హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు లేదా ప్రతిపాదనలు కారణమని ప్రచారం అవుతోంది. అయితే గ్రేటర్ సిటీ కార్పొర్పొరేషన్ ఏర్పాటుతో ఆయా ప్రాంతాల అభివృద్ధి, ఆదాయం పెంపు, మౌలిక వసతుల కల్పన సులువవుతుందని అధికారులు అంటున్నారు. కేంద్రం కూడా గ్రేటర్ సిటీలు, కార్పొరేషన్లకు భారీగా నిధులను, ప్రాజెక్టులను మంజూరీ చేసేలా నిబంధనలు ఉన్నాయని ఫలితంగా గ్రామాల్లో కూడా పట్టణీకరణ పెరిగి సత్వర అభివృద్ధి సాధ్యమవుతుందని కూడా అధికారులు అంటున్నారు.

మారనున్న నేతలరాతలు'

ప్రభుత్వ నిర్ణయం మేరకు సిటీ కార్పొరేషన్ ఏర్పాటైతే కౌన్సిలర్లు, చైర్మన్లు, సర్పంచ్‌లు కనుమరుగవుతారు. వారి స్థానంలో కార్పొరేటర్లు, మేయర్లు పాలనలోకి వస్తారు. ప్రస్తుతం సుమారు 1200 ఓటర్లతో ఒక మునిసిపల్ వార్డు, 300 ఓటర్లతో గ్రామ పంచాయతీ వార్డులు ఉండగా కార్పొరేషన్ ఏర్పాటైతే ఒక్కో డివిజన్ పరిధిలో సుమారు 30వేల నుంచి 40వేల ఓట్లు ఉంటాయి. దీంతో గ్రేటర్ సిటీ పరిధిలోకి కేవలం జిల్లాలోని 3 మునిసిపాలిటీలనే విలీనం చేస్తే ప్రస్తుత 68మంది కౌన్సిలర్లకు బదులు కేవలం 6మంది వరకు కార్పొరేటర్లు ఉండే అవకాశాలు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలను కూడా విలీనం చేస్తే 8 మండలాల్లోని సుమారు 220మంది సర్పంచ్‌ల బదులు కేవలం 10మంది లోపు మొత్తంగా జిల్లా నుంచి 16నుంచి 20మంది వరకు కార్పొరేటర్లు ఉండే అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం నిర్ణయం మేరకు ఏడాది అనంతరమే హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌పై స్పష్టత రానుంది.

నేడు పల్స్‌పోలియో



- 591 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి
- నేడు వీలుకాని వారికి రేపు, ఎల్లుండి పంపిణీ

సూర్యాపేటటౌన్, మార్చి 2 : పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతీ ఏడాది నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనుంది. ఇందుకోసం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఏర్పాట్లుచేశారు. ఐదేళ్లలోపు చిన్నారులు జిల్లాలో 95,281మంది ఉన్నారు. మొత్తం ఐదు మునిసిపాలిటీలతో పాటు 23మండలాల్లోని 475 పంచాయతీల పరిధిలో నూరు శాతం లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలు చేపడుతున్నారు. అందుకోసం ఆర్టీసీ బస్టాండ్లు,ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు 591 పోలియో కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నారు. ఆయాకేంద్రాల్లో చిన్నారులకు పోలియోచుక్కలు వేసేందుకు 2,364 మంది మెడికల్, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను నియమించారు. వీరితో పాటు పల్స్‌పోలియో కార్యక్రమ పర్యవేక్షణకు 57మంది సూపర్‌వైజర్లను నియమించారు. 27 ప్రత్యేక బృందాలు సిద్ధం చేశారు. పోలియోచుక్కల కిట్లను అందుబాటులో ఉంచారు. ఒకవేళ ఆదివారం వీలుకాని వారికి ఈ నెల 4, 5 తేదీల్లో వైద్యసిబ్బంది అలాంటి వారిని గుర్తించి పోలియోచుక్కలు వేయనున్నారు.

ప్రత్యేక ప్రాంతాలు

ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు వైద్యఆరోగ్య సిబ్బంది పలు ప్రత్యేక ప్రాంతాలను గుర్తించారు. ఎక్కువగా సంచార జాతులు నివసించే ప్రాంతాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నారు. అదేవిధంగా ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు, భవననిర్మాణ ప్రాంతాల్లో వివిధ ప్రాంతాల వచ్చి నివసిస్తుంటారు. వారి పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా టాస్క్‌ఫోర్స్ బృందం ఇప్పటికే 809 మంది చిన్నారులను గుర్తించారు. అదేవిధంగా శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ అర్బన్ సెంటర్ నుంచి పోలియో నిర్మూలన అవగాహన ర్యాలీని డీఎంహెచ్‌వో కోటాచలం ప్రారంభించారు. నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంతంలో కలెక్టర్ ఎస్ వెంకటరావు పోలియో చుక్కల మందు పంపిణీని ప్రారంభించనున్నారు.



సూర్యాపేటలో పోలియో చుక్కల పంపిణీపై అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో కోటాచలం

ఏర్పాట్లు పూర్తి చేశాం

ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశాం. జిల్లావ్యాప్తంగా 591 కేంద్రాలను ఏర్పాటుచేసి విజయవంతం చేయడానికి చర్యలు తీసుకున్నాం. ప్రయాణం చేసే వారి కోసం బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద సిబ్బందిని నియమించాం. తల్లిదండ్రులు వారి పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి. జ్వరం, అనారోగ్యంతో ఉన్నా పోలియో చుక్కలు వేయించవచ్చు, ఎలాంటి ప్రమాదం లేదు.

\- కోటా చలం డీఎంహెచ్‌వో

'ధరణి' దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

సూర్యాపేట రూరల్, మార్చి 2 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్ భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్ వెంకటరావు ఆదేశించారు. శనివారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డిని దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.322 పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయని తెలపగా ఈ నెల 6వరకు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తుల వివరాలు తెలుసుకున్న కలెక్టర్

శాసనసభకు వన్నెతెచ్చిన నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

సూర్యాపేట(కలెక్టరేట్): శాసనసభకు వన్నెతెచ్చిన నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని కలెక్టర్ ఎస్ వెంకటరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుదిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీపాదరావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వీవీ అప్పారావు, డీఆర్‌డీవో పీడీ మధుసూదన్‌రాజు, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యాం, అధికారులు పాల్గొన్నారు

విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు రేపు

సూర్యాపేట(కలెక్టరేట్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకంపై ఈ నెల 4వతేదీన జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం నిరంతర ప్రక్రియ అని, ఆ దిశగా ప్రజలను చైతన్యపర్చాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 5,190 దరఖాస్తులు అందాయని, కేంద్రం వాటిని పరిశీలించి రాష్ట్రానికి 936 దరఖాస్తులు పంపించగా అందులో 737 దరఖాస్తులు ఆమోదించామన్నారు. చేతివృత్తుల, కుల వృత్తులు చేసుకునే వారు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

ప్రశాంతంగా జరిగేలా చూడాలి

సూర్యాపేట అర్బన్: ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్ వెంకటరావు ఆదేశించారు.జిల్లాకేంద్రంలోని మారం కేతన్‌రెడ్డి కళాశాలలో ఇంటర్‌పరీక్షల నిర్వహణను ఆయన తనిఖీ చేశారు. కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఇదిలా ఉండగా ఇంటర్ పరీక్షల్లో భాగంగా జిల్లాలోని 32 కేంద్రాల్లో రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. జనరల్ విభాగంలో 6143మందికి 212మంది, ఒకేషనల్ విభాగంలో 1499 మందికి 130మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో కృష్ణయ్య తెలిపారు.

రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్‌గా సత్యనారాయణ

- హైకోర్టు ఆదేశాలతో పలుమార్లు నిలిచిన అవిశ్వాస తీర్మాన ప్రకటన

గరిడేపల్లి, మార్చి 2 : రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన జుట్టుకొండ సత్యనారాయణ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 2వ తేదీన గత చైర్మన్ రామయ్యపై అవిశ్వాసం సమావేశం నిర్వహించినా ఆయన హైకోర్టుకు వెళ్లడంతో మూడు పర్యాయాలు తీర్మాన ప్రకటన వాయిదా పడుతూ వచ్చింది. చివరగా గత నెల 27న హైకోర్టు రామయ్య పిటీషన్‌ను కొట్టివేసి చైర్మన్ ఎన్నిక చేపట్టాలని ఆదేశాలిచ్చింది. ఆ మేరకు శనివారం అధికారులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పదవికి జుట్టుకొండ సత్యనారాయణ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైనట్లు డీసీవో పద్మ ప్రకటించారు. అనంతరం ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పీఏసీఎస్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ పార్టీకి చెందిన మాజీ చైర్మన్ సంఘాన్ని భ్రష్టు పట్టించారన్నారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తమ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు, డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.



పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికైన సత్యనారాయణకు నియామకపత్రాన్ని అందజేస్తున్న డీసీవో పద్మ

అశ్లీలతకు తావివ్వకుండా వేడుకలు నిర్వహించాలి

మేళ్లచెర్వు, మార్చి 2: అశ్లీలతకు తావివ్వకుండా చట్టానికి లోబడి వేడుకలు నిర్వహించాలని డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మహాశంభులింగేశ్వరస్వామి దేవాలయ శివరాత్రి జాతర సందర్భంగా ప్రభలు ఏర్పాటుచేసే కమిటీలతో శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభల నిర్వహణలో కమిటీ సభ్యులకు పలు సూచనలు చేసి కమిటీ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మొత్తం 9 ప్రభలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలపగా, ఒక్కో ప్రభకు 5 వెహికల్ పాస్‌లు అందజేస్తామని డీఎస్పీ అన్నారు. ప్రభల నిర్వాహకులు సమన్వయంతో శాంతియుత వాతావరణంలో స్నేహపూర్వకంగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ప్రభల ఏర్పాటుకు అనుమతి కోసం కమిటీ సభ్యులు స్థానిక పోలీసుస్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, వైస్‌ఎంపీపీ గాయం గోపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, గోవిందరెడ్డి, షమ్మిరెడ్డి, ప్రభ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నిరంకుశ పాలన కొనసాగిస్తున్న కేంద్రం



సూర్యాపేటలో ర్యాలీ తీస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్, మార్చి 2: కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తోందని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో జరిగే మూడు విప్లవ పార్టీల ఐక్యత బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలో బైకు ర్యాలీ నిర్వహించి, మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మతం, కులం పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు. దేశంలో విప్లవంతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, వీరబోయిన రమేష్, భూక్యా రాంజీ, చంద్రకళ, సూరం రేణుక, జయమ్మ, వాజీద్ పాల్గొన్నారు.

సేల్స్ రంగంలో రాణించాలనుకుంటున్నారా?



అయితే ఆంధ్రజ్యోతి మీకు మంచి అవకాశం కల్పిస్తోంది మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే

ఆసక్తి ఉత్సాహము గల అభ్యర్థులకు సేల్స్ రంగములో మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.

- నెలసరి వేతనం రూ.9000/-.
- బుక్‌చేసిన కాపీ ఒక్కింటికి రూ.70/- ల చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరూ నెలకు సుమారు రూ.14,500/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.

అర్హతలు

1. వయస్సు: 19-30 సంవత్సరాల యువకులకు ఇది ప్రత్యేకం.
2. తెలుగులో అనర్గళంగా మాట్లాడగలగాలి.
3. విద్యార్హత: ఎస్.ఎస్.సి ఆపైన...

ఈ క్రింది ప్రాంతాలలో పని చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి

సూర్యాపేట : వై. వెంకన్న - 9985411408
కోదాడ : టి.నాగేశ్వరరావు - 9848730311
హుజూర్‌నగర్ : యం. నాగేశ్వరరావు- 9603327767
తిరుమలగిరి : కె. శ్రీనివాస్- 9573222453

నిద్రమత్తులో అదుపు తప్పిన కారు

▸▸ ఇద్దరు యువకులు మృతి ▸▸ దైవదర్శనాలకు వెళ్తుండగా విషాదం



సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో అతివేగంతో ఫుట్‌పాత్‌పైకి వచ్చి దెబ్బతిన్నకారు (ఇన్‌సెట్లో) కారు ప్రమాదంలో మృతులు విక్రమ్, రమేష్

తిరుమలగిరి, మార్చి 2 : డ్రైవర్ నిద్రమత్తులో కారు అదుపు తప్పి ఇంటి గోడను ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం తెల్లవారుజామున సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కాశిరెడ్డిపల్లెకు చెందిన కోల విక్రం, కుంట రమేష్, డోర్నాల శ్రీకాంత్, కుందేళ్ల అర్జున్ నలుగురు కలిసి కారులో విజయవాడ, తిరుపతి క్షేత్ర దర్శనాలకు బయలుదేరారు. కారును డోర్నాల శ్రీకాంత్ నడుపుతుండగా శనివారం ఉదయం మూడు గంటల సమయంలో తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్ సమీపంలోకి రాగానే నిద్రమత్తులో అదుపు తప్పింది. వేగంగా రోడ్డు పక్క ఫుట్‌పాత్‌పైకి వెళ్లి సమీపంలోని ఇంటి గోడను ఢీకొట్టింది. ఒక్కసారిగా భారీ శబ్ధం రావడంతో మేలుకున్న ఇంట్లోనివారు బయటకు వచ్చి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులను క్షతగాత్రులను సూర్యాపేటలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ పక్కసీటులో కూర్చున్న కోట విక్రమ్(30), వెనుకసీటులో కూర్చున కుంట రమేష్(31) మృతి చెందారు. కారు నడుపుతున్న డోర్నాల శ్రీకాంత్, కుందేళ్ల అర్జున్‌కు తీవ్రగాయాలతో కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రమేష్‌కు భార్య, కుమారుడు ఉండగాఆ, మిగిలిన ముగ్గురు అవివాహితులు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. రమేష్ సోదరుడు రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
సాయిరంగ ఎ/సి - మియాపూర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
వైజయంతి ఎ/సి - నాచారం | ముకుంద్ - మేడ్చల్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ | విజేత 70 ఎ/సి - బోరబండ
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
మహాలక్ష్మి 70 - కొత్తపేట | లక్ష్మీ కమల 70 ఎ/సి - అల్వాల్
GLOBAL CINEMAS LLP


మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల




మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



AMB CINEMAS GACHHIBOWLI, 4:15 p.m.
SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 11:00 p.m.
CENTRAL MALL - PANJAGUTTA, 4:20 p.m.
GVK ONE - BANJARA HILLS, 1:50 p.m.
SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 6:40 p.m.
GSM MALL - MIYAPUR, 4:50 p.m.
MANTRA MALL - ATTAPUR, 1:50 p.m.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



B M CREATIONS RELEASE

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
7.30,11.30,2.45,6.30,9.45

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | తారక్ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | మష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ | రంగా 70ఎంఎం - జీడిమెట్ల | సప్తగిరి 70 ఎ/సి - అల్వాల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | ముకుంద్ 70 - మేడ్చల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వెండిజోడు సేవోత్సవం

● నిత్య ఆదాయం రూ.32.87 లక్షలు ● 5న హుండీ కానుకల లెక్కింపు


వెండి జోడు సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మార్చి 2: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి వెండి జోడు సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వయంభువులను మేల్కొలిపిన ఆచార్యులు పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో సహస్రనామార్చనలు చేశారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య తిరుకల్యాణోత్సవాలను ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం వేళలో అలంకార వెండి జోడు సేవలు, దర్బారు సేవోత్సవం, సహస్ర నామార్చనలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్య పూజలు, యాగశాలలో రుద్ర హవన పూజలు శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. లక్ష్మీనృసింహుడిని 25వేల మందికి పైగా భక్తులు దర్శించుకోగా, ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.32,87,732 ఆదాయం సమకూరింది. నృసింహుడిని దర్శించుకున్న భక్తులు హుండీల్లో సమర్పించే కానుకలను ఈ నెల 5వ తేదీన లెక్కించనున్నట్లు దేవస్థాన ఈవో రామకృష్ణారావు శనివారం ప్రకటనలో తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల సందడి నెలకొంది. క్షేత్రాన్ని సందర్శించిన భక్తులు ఇష్టదైవాలను దర్శించుకుని మొక్కు పూజల్లో పాల్గొన్నారు. దీంతో సేవా మండపాలు, తిరువీధులు, ఘాట్ రోడ్ ప్రాంతాలు సందడిగా మారాయి. స్వామివారి ధర్మదర్శనాలకు రెండు గంటలు, ప్రత్యేక దర్శనాలకు అరగంట సమయం పట్టినట్టు భక్తులు తెలిపారు.

వైభవంగా లక్ష్మీనృసింహుడి నిత్యకల్యాణం

మఠంపల్లి, మార్చి 2:సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి క్షేత్రంలో లక్ష్మీనరసింహుడి నిత్య కల్యాణాన్ని శనివారం వేదపండితులు కన్నుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాసన అనంతరం నిత్య కల్యాణం వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండనవీన్, అర్చకులు తూమాటిశ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, కృష్ణామాచార్యులు, రామాచార్యులు, ఫణిభూషణమంగాచార్యులు, నరసింహామూర్తి, లక్ష్మీనరసింహామూర్తి,సీతరామశాస్త్రి, శేషగిరిరావు, రాజష్, రమేష్ పాల్గొన్నారు.








ముదిమాణిక్యం చారిత్రక వైభవం


బాదామి చాళుక్యుల కాలంనాటి దేవాలయాలు

పంచకూట ఆలయం

బాదామి చాళుక్యుల నాటి ఆలయం

ధ్వంసమైన వీరుడి విగ్రహం



నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలంలోని ముదిమాణిక్యం గ్రామం చారిత్రక సంపదకు నెలవుగా మారింది. క్రీస్తుశకం 1635వ కాలంలోనే కృష్ణానదీ తీరంలో ఉన్న ముదిమాణిక్యం గ్రామం పట్టణంగా విలసిల్లింది. శతాబ్దాల క్రితమే వర్తక, వాణిజ్యాలకు కేంద్రంగా ముదిమాణిక్యం విరాజిల్లిందని పురావస్తుశాఖ అధికారులు చెబుతున్నారు.

\- అడవిదేవులపల్లి

- కృష్ణానదీ తీరంలో బాదామి చాళుక్యుల నాటి ఆలయాలు
- ఓడరేవుతో వర్తక, వాణిజ్య కేంద్రంగా ప్రసిద్ధి
- పర్యవేక్షణలేక కనుమరుగువుతున్న చారిత్రక గుర్తులు
- కట్టడాలను పరిరక్షించాలని కోరుతున్నగ్రామస్థులు

గ్రామంలో సుమారు 1,300 ఏళ్ల నాటి పురాతన ఆలయాలను చరిత్రకారులు, పురావస్తు శాఖ అధికారులు గుర్తించారు. ఈ ఆలయాలు బాదామి చాళుక్యుల కాలానికి చెందినవని పబ్లిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ హిస్టరీ, ఆర్కియాలజీ, హెరిటేజ్(ప్రిహా), తెలుగు వర్సిటీకి చెందిన డాక్టర్ ఎంఏ. శ్రీనివాసన్, ఎస్. అశోక్‌కుమార్‌ల బృందం పేర్కొంది. ఆలయాల్లో శివలింగం, విష్ణు విగ్రహ శిథిలాలతోపాటు ఒక శాసనాన్ని గుర్తించారు. శాసనంలో 'గండలోఇన్ద్రు' అనే పదం ఉందని బహుశా అది 8వ శతాబ్దానికి చెందినది కావొచ్చని పురాతత్వ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. కృష్ణానది ఒడ్డున ఉన్న రెండు ఆలయాలను క్రీస్తు శకం 543 నుంచి 750 మధ్య కాలంలో నిర్మించి ఉంటారని తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఏ. శ్రీనివాసన్ తెలిపారు. ఆలయాలు కాదంబ నగార శైలిని, రేఖాన గార శైలి పద్ధతిలో నిర్మించినట్లు గుర్తించారు. ఇదే గ్రామం లో ఉన్న ఐదు దేవాలయాల్లో (పంచకూట) ఒక ఆలయంలోని స్తంభంపై 'గండలోఇన్ద్రు' అని లఘు శాసనంపై రాసిఉంది. ఈ స్తంభాన్ని 8 లేదా 9వ శతాబ్ధంలో నిర్మించారు. ఈ లఘు శాసనాన్ని ఒక వీరుడి బిరుదుగా భావిస్తున్నట్లు ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఎపిగ్రఫీ శాఖ డైరెక్టర్ డాక్టర్ మునిరత్నం వివరించారని స్థానికులు తెలిపారు. అదేవిధంగా ముదిమాణిక్యం గ్రామం నడిబొడ్డున ఉన్న రామాలయం వద్ద 350ఏళ్ల నాటి ఒక స్తంభాన్ని కనుగొన్నట్లు చరిత్రకారులు ప్రిహా తెలిపారు. కృష్ణానదితీరంలో పురాతన సోమేశ్వరాలయం వద్ద 20 అడుగుల మేర ఉన్న ధ్వజ స్తంభమే అలనాటి దీప స్తంభంగా గుర్తించారు. దీప స్తంభం శకనామ సంవత్సరం ప్రకారం 1,557 సంవత్సరంలో నిర్మించినట్లు దానిపై రాసి ఉండగా క్రీ.శ ప్రకారం 1635 జూన్ 1న సోమవారం అని ఆ స్తంభంపై మాదిరాజు నర్సయ్య శాసనాన్ని లిఖించినట్లు పబ్లిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ హిస్టరీ, ఆర్కియాలజి, హెరిటేజ్(ప్రిహా) నిర్ధారించారు. శాసనంపై తెలుగు తమిళ పదాలు ఉన్నట్లు కాశీవిశ్వనాథుని ప్రార్థిస్తున్నట్లు పద్యం కూడా రాసినట్లు తెలిపారు. ఈ శాసనాన్ని ఆనాడు ముదిమాణిక్యాన్ని పాలించిన వాలి మునులయ్య కుమారుడు పోలినేడు వేయించినట్లుగా గుర్తించారు. దీప స్తంభమే నాటి ప్రజలకు దిక్సూచిగా ఉండేదని భావిస్తున్నారు.

మునిమాణిక్యమే... నేటి ముదిమాణిక్యం

క్రీ.శ సుమారు 1,213 సంవత్సరంలో కల్యాణ చాణక్య వంశానికి చెందిన త్రిభునమల్లదేవుడు, అతని సామంతరాజైన తొండేశ్వరుడు 50 స్తంభాలతో కూడిన సత్రశాల బౌద్ధమ దేవాలయాలు నిర్మించారు. అయితే అక్కడ కొన్నాళ్లకు ఆ దేవాలయాల వద్ద కృష్ణానది పరివాహక ప్రాంతంలో 'బౌద్ధంపాడు' అనే గ్రామం వెలిసింది. గ్రామస్థులు నిత్యం ఆ దేవాలయంలో పూజలు, పండుగలు చేసేవారు. అప్పట్లో ఆ గ్రామానికి గత్తర వచ్చి గ్రామం కనుమరుగై పోయింది. ఆగ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో అడవి ఉంది. ఆ అడవి సమస్త దేవుళ్ల నిలయంగా ఉండేది. అక్కడికి దేవుళ్ల వచ్చి వెళ్తుంటారని భక్తుల నమ్మకం. ఆ అడవిలో బౌద్ధంపాడు ప్రజలు కొందరు నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. ఆ అడవిలోనే కొందరు మునులు నివాసం ఏర్పాటు చేసుకున్నారు. మునులు, ప్రజలు నివాసముంటు న్న ప్రాంతాన్ని మునిమాణిక్యంగా పిలిచేవారు కాలక్రమేణా మునిమాణిక్యం అనే పేరు ముదిమాణిక్యంగా మారిందని చరిత్రకారులు చెబుతున్నారు.

కనుమరుగవుతున్న చారిత్రక సంపద

క్రీస్తుశకం 13వ శతాబ్ధం నుంచి 17వ శతాబ్ధం వర కు కల్యాణ చాళుక్యులు, బాదామి చాళుక్యులు ముదిమాణిక్యం గ్రామాన్ని పాలించారు. ఆ కాలంలోనే పట్టణంగా విరాజిల్లింది. కృష్ణానది తీరంతోపాటు గ్రామ నడిబొడ్డున ఎన్నో పురాతన ఆలయా లు, కోటలు, దీపపు స్తంభాలు, పురాతన ఓడరేవు, శాసనాలు నెలవుగా మారింది. కొందరు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతూ ఆలయాలను, ఆనవాళ్లను ధ్వంసం చేస్తున్నారు.

పడవలు, ఓడలకు దిక్సూచిలా దీపస్తంభం



500 ఏళ్ల క్రితం కృష్ణానది తీరంలో ఉన్న దీప స్తంభంపై దీపాలు వెలిగించేవారు. ఆ దీపం దిక్సూచిగా ఉపయోగపడి గ్రామానికి పడవలు, ఓడ లు రాకపోకలు సాగించేవి. గ్రామానికి నాలుగు దిక్కుల్లో స్తంభాలపై నాలుగు శాసనాలు అప్పట్లో వేయించారు. ముదిమాణిక్యం గ్రామం ఎంతో ప్రసిద్ధి చెం దగా ఇప్పుడు నాటి ఆనవాళ్లు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకుని ముదిమాణిక్యం గ్రా మంలోని గుడి, కోటలను, దీప స్తంభాలను పరిరక్షించాలి.

\- చల్లా శివారెడ్డి ముదిమాణిక్యం

పర్యవేక్షణ అంతంతే

- కీలక శాఖలకు ఏళ్ల తరబడి ఇన్‌చార్జిలే దిక్కు
- ఇంకెన్నాళ్లీ ఇన్‌చార్జిల పాలన?
- విద్యా, గిరిజన, మైనార్టీ శాఖలకు అదే పరిస్థితి



యాదాద్రి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్‌కు ధీటుగా రూపొందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టింది. అయితే ఇందుకోసం ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. జిల్లా యంత్రాంగం లో విద్యాశాఖ ఎంతో ప్రాముఖ్యమైంది. కీలకమైన శాఖకు గత రెండున్నరేళ్లకు పైగా ఇన్‌చార్జి అధికారితోనే కాలం వెళ్లదీస్తున్నారు. నూతన ప్రభు త్వం ఏర్పడగానే పలువురు అధికారుల బదిలీ ప్రక్రియను చేపట్టింది. ఇన్‌చార్జి అధికారులకు అవకాశం లేకుండా పూర్తిస్థాయి బాధ్యతలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ ఇన్‌చార్జి అధికారుల స్థానంలో పూర్తిస్థాయి అధికారులు నియమిస్తారని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు. పదోతరగతి పరీక్షలు ఈ నెలలో ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షలపై జిల్లాయంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. గతంలో కంటే ఈసారి ఉత్తమ ఫలితాలు సాధించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇందుకోసం పదో తరగతి విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తుంది. అయితే జిల్లాలో పూర్తిస్థాయి విద్యాశాఖ అధికారి లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. యాదాద్రి భువనగిరి డీఈవోగా పనిచేసిన చైతన్య జైనీ 2021 అక్టోబర్‌లో బదిలీపై వెళ్లడంతో విద్యాశాఖ నల్లగొండ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహకు అదనపు బాధ్యతలను అప్పగించింది. 2021 అక్టోబరు నుంచి 2022 జూన్ వరకు నరసింహ డీఈవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్థానంలో వరంగల్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న కె.నారాయణరెడ్డికి జూలై నుంచి అదనపు బాధ్యతలను అప్పగించారు. కీలకమైన విద్యాశాఖకు శాశ్వత డీఈవోను నియమించిన పక్షంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతోపాటు సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపే అవకాశం ఉంటుంది. ఇన్‌చార్జి అధికారి ఉన్న పక్షంలో రెండు శాఖలకు సమన్యాయం చేయాల్సి ఉంటుంది. దీంతో అధికారులు కాస్త ఇబ్బందికరమే. గతంలో డీఈవోతోపాటు... డిప్యూటీ డీఈవోలు ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారు. అయితే ప్రభుత్వం డిప్యూటీ డీఈవో పోస్టులను రద్దు చేయడంతో, వారి బాధ్యత ఎంఈవోలపై పడింది.

277 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ

జిల్లాలో మొత్తం 3,465 ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కాగా, ప్రస్తుతం 2,840 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా మరో 625 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గతంలో విద్యాశాఖ నివేదిక రూపొందించింది. అయితే బదిలీల ప్రక్రియతోపాటు కొంతమంది ఉపాధ్యాయులు జిల్లాకు విచ్చేశారు. తాజాగా ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించింది. ఈ నోటిఫికేషన్‌లో జిల్లాలో మొత్తం 277 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు జారీచేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 84, లాంగ్వేజ్ పండిట్‌లు 21, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు 2, ఎస్‌జీటీలు 137, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేటర్లు 10, ఎస్‌జీటీ(స్పెషల్ ఎడ్యుకేటర్స్23 వరకు ఖాళీగా ఉన్నాయి. ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలపై భారం పడే అవకాశం ఉంది. అయితే ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు... ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులను విద్యాశాఖ సర్దుబాటు చేసింది. జిల్లాలో 50 స్కూల్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసి, విద్యా ప్రమాణాల బాధ్యతను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అప్పగించింది. అయితే వారికి అవసరమైన సిబ్బందిని మాత్రం ఏర్పాటు చేయలేదు. సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాలల్లో పర్యవేక్షణ కొరవడింది.

జిల్లాలో 712 ప్రభుత్వ పాఠశాలలు

జిల్లాలో మొత్తం 17 మండలాల్లో 712 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 481, ప్రాథమికోన్నత పాఠశాలలు 68, ఉన్నత పాఠశాలలు 163 ఉన్నాయి. 17 మండలాల్లోనూ శాశ్వత ఎంఈవోలు లేకపోవడం గమనార్హం. జిల్లాలో మొత్తం 163 జీహెచ్‌ఎం పోస్టులకు కేవలం 73మందిమాత్రమే ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 90పాఠశాలల్లో సీనియర్ స్కూల్‌అసిస్టెంట్లే ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులుగా అదనపు బాధ్యతలు స్వీకరించిన స్కూల్ అసిస్టెంట్లు తరగతిలో ఆశించిన మేరకు పాఠ్యాంశాలు బోధించడంలేదు. పాఠశాలల పర్యవేక్షణతోనే కాలం గడిచిపోతోంది. దీంతో విద్యార్థులు పలుసబ్జెక్టుల్లో వెనుకబడుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖలో పూర్తిస్థాయి పర్యవేక్షణ అధికారులతోనే సమస్యలకు పరిష్కారం మార్గం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఏడాదిన్నరగా గిరిజన, మైనార్టీ శాఖల అధికారుల పోస్టులు ఖాళీ

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పోస్టు ఏడాదిన్నరగా ఖాళీగా ఉంది. గతంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిగా పనిచేసిన మంగ్తానాయక్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల కు పట్టుపడ్డారు. ఆయన స్థానంలో జిల్లా యంత్రాంగం డీఆర్డీవోకి అదనపు బాధ్యతలు అప్పగించింది. డీఆర్డీవో శాఖ కీలకమైంది. ఉపాధి కూలీలతోపాటు స్వయం సహాయక సంఘాల గ్రూపుల రుణాల మంజూరుతోపాటు ఇతర పథకాలపై నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీంతో డీఆర్డీవోపై అదనపు పనిభారం పడిందని చెప్పవచ్చు. ప్రస్తుతం జిల్లాలో పోడు భూములు లబ్ధిదారుల ఎంపికతోపాటు గిరిజన సంక్షేమ హాస్టళ్లపై పర్యవేక్షణ చేయాల్సి ఉంది. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు హాస్టల్ వార్డెన్లపై నిరంతరం పర్యవేక్షించాలి. ఈ శాఖకు శాశ్వత అధికారిని నియమిస్తే పర్యవేక్షణ సులువుగా ఉంటుందని పలువురు గిరిజన నేతలు కోరుతున్నారు. అదేవిధంగా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బదిలీ అయి ఏడాదిన్నర కాలం కావస్తోంది. ఈ శాఖకు బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య ఇన్‌చార్జిగా ఉన్నారు. పూర్తిస్థాయి మైనార్టీ శాఖ అధికారిని నియమించాలని కోరుతున్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

● టీఎస్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

హుజూర్‌నగర్, మార్చి 2 : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని టీఎస్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన టీఎస్ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. మాదిగలంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో హక్కులు సాధించుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా 1వ తేదీనే జీతాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇస్తూ పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరైనవిధానం కాదన్నారు. మలమూత్రాలు ఎత్తిపోస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్న దళిత, పారిశుధ్య కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించకుండా వారి ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నారని ధ్వజమెత్తారు. పారిశుధ్య కార్మికుల్లో అధిక శాతం దళిత కులస్థులే ఉన్నారన్నారు. ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందన్నారు. స్వచ్ఛభారత్‌కు ప్రతిరూపమైన కార్మికులకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా చిలక భిక్షంను నియమించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పరశురాములు, జిల్లా ఇన్‌చార్జి నాగరాజు, రామకృష్ణ, సందీప్, కృష్ణయ్య, ముక్కంటి, సైదులు, ఆరోను హుస్సేను పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

వేసవి ఆరంభంలోనే నీటిఎద్దడి

పాలకవీడు, మార్చి 2 : వేసవి ప్రారంభంలోనే మంచినీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి వనరుల్లో నీటిలభ్యత లేకపోవడంతో కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని కల్మెట్‌తండా, రాఘవతండా, దెచ్చుతండా, సజ్జాపురంతండా, కొత్తతండాతో పాటు పలు తండాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. సర్పంచ్ పదవీకాలం ముగియడం, స్పెషల్ ఆఫీసర్లకు గ్రామపంచాయతీ బాధ్యతలు అప్పగించడంతో నీటి వనరుల మీద సరైన అవగాహన లేకపోవడంతో సమస్య పరిష్కారం మరింత జటిలంగా మారి రోజు రోజుకూ పెరుగుతుంది. తగదానికి కూడా సరిపడా నీరు లేక పోవడంతో గిరిజనలు వ్యవసాయ బావులు, బోర్ల నుంచి తెచ్చుకుంటున్నారు. వేసవి ప్రారంభంలోనే నీటిఎద్దడి ఏర్పడంతో గిరిజనులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చి ప్రారంభ దశలోనే తండాల్లో నీటిఎద్దడి ఉంటే, వేసవి మొత్తం ఎన్ని ఇబ్బందులు పడాలో అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కొందరు బైక్‌లపై డబ్బాల్లో పొలాల నుంచి మంచినీటిని తెచ్చుకుంటున్నారు. బావుల్లో, బోర్లలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో నీటిఎద్దడి ఏర్పడినా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లే వ్యవహరిస్తోందని పలువురు ఆరోపించారు. చెర్వులు ఎండి పోవడంతో భూగర్భజల పరిస్థితి దారుణంగా ఉంది. మండలంలోని వివిధ గ్రామాల్లో, తండాల్లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే అద్దెకు బోర్లు తీసుకొని నీటిని అందించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.


కల్మెట్‌తండాలో నీటి కోసం బిందెలు క్యూలో ఉంచిన గిరిజనులు

అప్పుడప్పుడే మిషన్ భగీరథ

మండలంలోని 22 గ్రామపంచాయతీలు ఉండగా, ఆయా గ్రామాలకు మిషన్ భగీరథ నీరు నిరంతరాయంగా సరఫరా కావడం లేదు. అడపాదడప నీటిని సరఫరా చేస్తున్నారు. గుడుగుంట్లపాలెం, బెట్టుతండా, నర్సింగులగూడెం, గుండెబోయినగూడెం, గుండ్లపహాడ్‌తో పాటు పలు తండాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదు. కల్మెట్‌తండాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. 300 కుటుంబాలు ఉన్న ఈ గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో కృష్ణానది ప్రవహిస్తున్నా బోర్లు వేసినా నీటి చుక్కపడటం లేదు. దీంతో కిలోమీటరు దూరంలోని పొలాలకు వెళ్లి మంచినీటిని తెచ్చుకుంటున్నారు.

చాలా ఇబ్బందిగా ఉంది



తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. బోర్లలో నీరు అడుగంటాయి. ట్యాంకర్ల ద్వారానైనా నీటిని అందించాలి. కిలోమీటరు దూరం వెళ్లి బావుల వద్ద నుంచి తెచ్చుకుంటున్నాం. అప్పుడప్పుడే మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నారు. అవి కూడా సరిపోను రావడం లేదు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కారం చూపించాలి.

● మధునాయక్, కల్మెట్‌తండా వాసి

తండాలకు తాగునీరు అందిస్తాం

నీటిఎద్దడి దృష్ట్యా పాలకవీడు మండలంలో ఇప్పటివరకు 16 బోర్లు వేయించాం. భూగర్భజలాలు అడుగంటడంతో కొన్ని బోర్లు 400పీట్లు వేయించినా నీటి చుక్క పడలేదు. ఉన్న వాటిని కొన్నింటిని మరమ్మతులు చేయించాం. చేతి పంపులోనూ రిపేరు చేయిస్తున్నాం. వేసవిలో నీటిఎద్దడికి నివారణకు తగిన ప్రణాళికలను తయారుచేసి నీరు అందేలా కృషి చేస్తాం.

● మహేష్, ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్

ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి బాలునాయక్

సూర్యాపేట రూరల్, మార్చి 2 : విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రూరల్ ఎస్‌ఐ బాలునాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఇమాంపేట గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సమస్యలుంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని, మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ కళాబృందంతో మహిళల భద్రత, డయల్-100, సోషల్ మీడియా తదితర సైబర్‌నేరాలపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీటీం ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, షీటీం సిబ్బంది ఎల్లారెడ్డి, సాయిజ్యోతి, యల్లయ్య, గోపీచారి, గురులింగం, ప్రిన్సిపాల్ శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి


వార్షికోత్సవంలో పాల్గొన్న రామన్ హైస్కూల్ విద్యార్థులు

సూర్యాపేటఅర్బన్, మార్చి 2: విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రామన్ హైస్కూల్ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏరంగంలో ఆసక్తి ఉందో గుర్తించి ఆ దిశ ప్రోత్సహించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. విద్యార్థులు కళలను సాకారం చేసుకునేలా విద్యాలయాలు ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాలి కవిత, ఎండీ పాషా, పర్చిపాల వెంకన్న పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

సూర్యాపేట సిటీ, మార్చి 2 : హమాలీ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను ఏర్పాటుచేయాలని హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈమధ్య, దినదినం చేస్తున్న అన్నిరంగాల హమాలీ కార్మికులతో ప్రభుత్వానికి, ప్రైవేటు వ్యాపారస్తులకు రూ.కోట్లలో లాభాలు వస్తున్నాయన్నారు. హమాలీలకు పని గ్యారెంటీ లేదని, సంవత్సరంలో 100 రోజులు కూడా పని దొరకని పరిస్థితి ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం, హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో చెరుకు యాకలక్ష్మి, ఎల్లయ్య అమ్మయ్య, లింగానాయక్, ఎరుకల వెంకన్న, శ్రీనివాస్, బొల్లేటి రాజు, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాలపై ఆసక్తి పెంచుకోవాలి


ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న న్యూమిలీనియం పాఠశాల కరస్పాండెంట్ బాల్న లక్ష్మీశ్రీనివాస్

సూర్యాపేట అర్బన్, మార్చి 2 : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకోవాలని న్యూమిలీనియం పాఠశాల కరస్పాండెంట్ బాల్న లక్ష్మీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని న్యూమిలీనియం పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించి, మాట్లాడారు. మంచి సమాజం మంచి విద్యార్థి చేతుల్లో ఉంటుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించేలా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పోటీపరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలన్నారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో వస్తుతయారీ, మార్కెటింగ్, ధరలు, శ్రమ, సృజనాత్మకత వంటి అనేక విషయాలు అవగాహనలోకి వస్తాయన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలోని వంటకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలసుందర్, వైస్‌ప్రిన్సిపాల్ మహమ్మద్ జానీ, ఉపాధ్యాయులు జాకీర్, వసంత్, భవానీ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలు జరపాలి

నేరేడుచర్ల, మార్చి 2 : నగదు రహిత లావాదేవీలు రైతులు కూడా జరుపుకోవాలని నేరేడుచర్ల సహకార బ్యాంకు మేనేజర్ కృష్ణ సూచించారు. నేరేడుచర్ల పీఏసీఎస్ ఆవరణలో రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నగదు రహిత లావాదేవీలతో పాటు రుణ సదుపాయాలు, డిపాజిట్లు, రుణసదుపాయాలు ఏవిధంగా పొందాలనే విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రత్యేకంగా నల్లగొండ నుంచి వచ్చిన ఏటీఎం వ్యాన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నల్లగొండ బ్యాంకు అధికారులు సతీష్, క్రాంతి, డైరెక్టర్లు దేవులపల్లి శంకరాచారి, సీతవేని శ్రీనివాస్, రైతులు రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సంజీవరెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

మేనేజర్లు కావలెను

జగ్గయ్యపేట - నందిగామ మధ్యలో గల ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు క్రింద తెలిపినవారు కావలెను.

1). H.R. మరియు పర్సనల్ మేనేజర్ : (10 నుండి 15 సంవత్సరాలు అనుభవం ఉండవలెను).

2). అకౌంట్స్ మేనేజర్ : 10 నుండి 15 సంవత్సరాలు మ్యాన్ ఫ్యాక్టరింగ్ లో అనుభవం ఉండవలెను.)

3). PURCHASE మేనేజర్ : (10 నుండి 15 సంవత్సరాలు అనుభవం ఉండవలెను).

ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఆసక్తి గలవారు మీ పూర్తి బయోడేటాను క్రింద ఫోన్ నెంబరుకు వాట్సాప్ ద్వారా పంపగలరు.

W/P నెం.99512 30888

CLASSIFIEDS

INDEPENDENT HOUSE FOR SALE

★ Suryapet, Manasa Nagar East facing 234 Sq. Yds, 2BHK 1800 SFT., Frist Floor 1800 Slab and Pent House 800 SFT Slab. Contact : 90306 09401, 99482 57720

AJY_

INDEPENDENT HOUSE FOR SALE

★ కోదాడ పట్టణంలోని తిరుమలనగర్ టీచర్స్ కాలనీలో ఇండిపెండెంట్ ఇల్లు 200 గజాలలో 2BHK అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 94414 25544

AJY_ 135231

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లకు ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/జరగబోయే నష్టాలకు, క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/- Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413365, 9985413656 7702511532

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9177572576

ప్రజాపాలన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, మార్చి 2 : ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వపథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నరేష్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏపీవో రవి, ఈసీ మహేష్, ఆపరేటర్లు సైదయ్య, శివ, విక్రాంత్ పాల్గొన్నారు.

మఠంపల్లి:స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో అంజనీయులు, కార్యదర్శులు ఉన్నారు.

మద్దిరాల : ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎంపీడీవో సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజేష్, ఏపీవో గుండు వెంకన్న, వంశీ, శ్రీధర్, వెంకటేశ్వర్లు, ఎల్లేష్ పాల్గొన్నారు.

పాలకవీడు : అర్హ గ్యారెంటీ కోసం ఈనెల 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో లక్ష్మి తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శంకర్ పాల్గొన్నారు.


మద్దిరాలలో ప్రజాపాలన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి

ఆత్మకూర్(ఎస్) : ధరణి దరఖాస్తులను త్వరగా పరిశీలించి, పరిష్కరిస్తామని తహసీల్దార్ వినోద్‌కుమార్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. మండలంలో మొత్తం 474 ధరణి దరఖాస్తులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 9 వరకు దరఖాస్తుల పరిశీలన చేసి, పరిష్కారిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ అజయ్య ఇంద్రకుమార్, బూర వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి


మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న దామోదర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, మార్చి 2 : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాసరబాద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవాస భారతీయుడు ఎల్లం కిరణ్‌కుమార్ రూ. 2 లక్షలతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తోందన్నారు. అనంతరం గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లును లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం దుర్గారెడ్డి, సింహ, సంగు శ్రీను, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి


కబడ్డీ క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ మహేందర్‌నాథ్

అర్వపల్లి, మార్చి 2 :క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ఎస్‌ఐ మహేందర్‌నాథ్, అర్వపల్లి యోగానందలక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలను ప్రారంభించి వారు మాట్లాడారు. గెలుపు ఓటములను స్నేహపూర్వకంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మోరపాక సత్యం, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, వేల్పుల రమేష్, జేరిపోతుల సోమయ్య, సిగ నరీగౌడ్, కోటిప్రసాద్, పేతతంలు సైదులు, రవి, సోమయ్య, శ్రీనివాస్, నాగరాజు, మేకల సత్యనారాయణ పాల్గొన్నారు.

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి


గృహజ్యోతి పథకం ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 2 : గృహజ్యోతి కింద ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ శాఖాధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని ఆవిష్కరించి, మాట్లాడారు. ఉచిత విద్యుత్‌పై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. అర్హులందరికీ గృహజ్యోతి పథకాన్ని అందిస్తామన్నారు. గృహజ్యోతి పథకం పేదలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, బాస్కర్, సత్యనారాయణ, పణి, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఆటోలో 16 మంది

ఆ ఆటోలో ఐదుగురికి మించి తరలించవద్దు. కానీ పాలకవీడు మండల కేంద్రంలో కూలీలను తరలిస్తున్న ఆటోను తనిఖీ చేసిన ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్యకు విస్తుపోయేంత మంది కనిపించారు. ఏకంగా ఆటోలో 16 మంది ఉన్నారు. పరిమితికి మించి తరలిస్తుండటంతో ఆటో డ్రైవర్‌ను మందలించారు. వంట ఏరివేయడం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలానికి కూలీలను తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలిపారు. మరోసారి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి మరో ఆటోలో కూలీలను తరలించారు. డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు ప్రమాదాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు.

● పాలకవీడు


ఒకే ఆటోలో 16 మందిని తరలిస్తున్న ఆటో డ్రైవర్‌కు ప్రయాణికులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య

దాసాయి చెరువు రూ.10 లక్షలకు వేలం : డీఎఫ్‌వో

భానుపురి, మార్చి 2: జిల్లాకేంద్రంలో మత్స్య సహకార సంఘాల ఆధీనంలో లేని దాసాయిచెరువులో చేపల పెంపకం హక్కు కోసం శనివారం వేలం పాట నిర్వహించినట్లు మత్స్యశాఖ జిల్లా అధికారి రూపేందర్‌సింగ్ తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు గుత్తేదారులు 17మంది డిపాజిట్ చేసినా 10 మంది వేలంపాటలో పాల్గొనగా కోవెల ఏడుకొండలు మాత్రమే వేలంలో పాల్గొన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ భర్త దరావత్ లింగానాయక్ రూ.10 లక్షలకు వేలం పాడి దక్కించుకున్నారని రూపేందర్‌సింగ్ తెలిపారు. 24గంటల్లో డబ్బులను చెల్లించాలని గుత్తేదారుకు తెలిపారు.

ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం


జగదీశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న తహసీల్దార్లు

హుజూర్‌నగర్, మార్చి 2: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని పలువురు అన్నారు. హుజూర్‌నగర్ ఆర్డీవోగా పనిచేసి నల్లగొండ బదిలీపై వెళ్లిన జగదీశ్వర్‌రెడ్డిని కార్యాలయంలో శనివారం తహసీల్దార్లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీతో పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు నాగార్జునరెడ్డి, సైదులు, మంగ, కవిత, శ్రీదేవి, నారాయణ, కమలాకర్ పాల్గొన్నారు.

నేడు హుజూర్‌నగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

హుజూర్‌నగర్, మార్చి 2: పట్టణంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ వెంకటకృష్ణయ్య, ఏడీఈ సక్రూనాయక్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పట్టణంలోని అన్నిప్రాంతాలకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలన్నారు.

11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి

సూర్యాపేట క్రైం, మార్చి 2 : హైదరాబాద్‌లోని రామంతపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 2024-25 విద్యాసంవత్సరానికి 1వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన, లంబాడి, ఎరుకల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 2017జూన్ 1వ తేదీ నుంచి 2018 మే 31వ తేదీ మధ్యలో జన్మించిన వారు దరఖాస్తుకు అర్హులన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి: ఎంపీపీ

అర్వపల్లి, మార్చి 2 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. శనివారం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ఆమె మాట్లాడారు. ఎంపీపీ నిధులు రూ.20లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింగ నాగమ్మశ్రీనివాస్‌గౌడ్, ఎంపీవో సందీప్, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, సిగ నరీగౌడ్, కార్యదర్శి నెహ్రూనాయక్, దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి, మేకల రాంబాబు, దైలబోయిన మహారాజు, మామిడి శ్రీను, పందు, యాగసందుల పాల్గొన్నారు.

కారు, లారీ ఢీ.. నలుగురికి గాయాలు

గరిడేపల్లి, మార్చి 2 : లారీ, కారు ఢీకొని నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని రాయి నిగూడెంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మిర్యాలగూడకు చెందిన దీరావత్ సుదాన్ తన కుటుంబ సభ్యులు హుజూర్‌నగర్‌లోని బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి కారులో వెళ్లి శనివారం సాయంత్రం తిరిగి మిర్యాలగూడ వస్తున్న క్రమంలో గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామ శివారు వద్ద మిర్యాలగూడెం నుంచి హుజూర్‌నగర్ వైపు వెళ్తున్న లారీ, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కారులోని నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఎంవీఐ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలి


ఎంవీఐ జిలాని

కోదాడ, మార్చి 2 : కోదాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఎంవీఐ జిలాని రెవెన్యూ అధికారులను కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రైవేట్ స్థలంలో విధులు నిర్వహిస్తున్నామని, ఆ స్థలం వాహనాలను తనిఖీ చేసేందుకు సరిపోవటం లేదన్నారు. నిత్యం పదుల సంఖ్యలో లారీలు, కార్లు, ట్రాక్టర్లు, కొనుగోలు చేసిన వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వస్తారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, రెన్యూవల్‌తో పాటు ఇతర వాటి కోసం వాహనదారులు వస్తుంటారని ఆయన అన్నారు. ఈ సేవల్లో కొత్త వాహనాలను తనిఖీ చేసేందుకు కొత్త లైసెన్స్ దారులు వాహనాలను టెస్టింగ్‌కు అనువైన స్థలం కావాలని, అందుకు ఐదు ఎకరాల స్థలం అవసరం అవుతుందన్నారు. క్రమంలో ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు ఎంవీఐ కార్యాలయానికి సరిపడా స్థలాన్ని కేటాయించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

ఆత్మకూర్(ఎస్): మక్తాకొత్తగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.వివిధహోదాల్లో విద్యా ర్థుల ఉత్తమంగా ప్రతిభ కనబరిచి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, వెంకన్న పాల్గొన్నారు.

మద్దిరాల: మండలంలోని ముకుందాపురం గ్రామ ఎస్‌ఎమ్‌సీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మీసాల ఎల్లేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కాసం సతీష్, కొండ లింగన్న, ప్రధాన కార్యదర్శిగా కాకిగోలు నరేష్, కోశాధికారిగా పంతం ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవిలమల్లు, యూత్ మండల అధ్యక్షుడు మమూనూరి ఉపేందర్, శ్రీను, పుల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, విజయ్, విక్రమ్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: పోలియోరహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వైద్యాధికారి సుధాకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలవ్యాప్తంగా 27 కేంద్రాలతో పాటు ఐదు మొబైల్, ట్రావెల్ రూట్ ద్వారా పోలియో చుక్కలను పంపిణీ చేస్తామన్నారు. తప్పనిసరిగా పోలియోచుక్కలు వేయించాలన్నారు.

హుజూర్‌నగర్: భారత స్వాతంత్య సమరయోధురాలు సరోజినినాయుడు ఆశయాలు సాధించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు కోరారు. పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. మహిళల చైతన్యానికి ఆమె ఎంతో కృషిచేశారన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, బాస్కర్, ప్రసాద్, పణి, పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం షైహాం ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కంపెనీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి వైద్యులు ప్రత్యేకపరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆత్మకూర్(ఎస్): సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు దాసరి వీరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. ముక్కుడుదేవుల పల్లిలో నిర్వహించిన వీరయ్య సంతాపసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సామా నర్సిరెడ్డి, గంట నాగయ్య, బొల్లెద్దు వెంకన్న, బాలస్వామి, వెంకట యాదవ్, నరసయ్య, కునుకుంట్ల సైదులు, మధు, నర్సమ్మ, దశరథ పాల్గొన్నారు.

మఠంపల్లి : రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసరాల ధరలను పెంచి పేద ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య శంకర్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: కార్మికులకు ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. పట్టణంలోని ఇందిరాభవన్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మల్లి కార్జున్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. కార్యక్రమంలో వెలంకొండ వెంకటేశ్వర్లు, నిర్మల, వసుంధర, పాపమ్మ, సుమతి,రమణ, పద్మ, బుజ్జికవిత, జయలక్ష్మి, స్వరూప, ఉమ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు సహాయం అందించడం అభినందనీయమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, జడ్పీటీసీ కందాళ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జూట్‌హీల్స్ రోటరీ క్లబ్, పూర్వ విద్యార్థుల సంయుక్తంగా ఆరు హైకిట్లను అందజేశారు.కార్యక్రమంలో దాతలు చరికంటి పవన్ రెడ్డి, సుమతి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, హెచ్‌ఎం రాములునాయక్, ముత్తారెడ్డి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

వేపలసింగారంలో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం


దేవాలయాన్ని మామిడితోరణాలతో అలంకరిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్, మార్చి 2 : మండలంలోని వేపలసింగారంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ 24వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవ, పుణ్యాహవాచనం, గణపతి పూజ, పంచగవ్యప్రాశనతో పాటు ఇతర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దేవాలయాన్ని మామిడి తోరణాలు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. కార్యక్రమంలో సారెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌ఆర్ వెంకటరెడ్డి,నాగిరెడ్డి, బిక్షారెడ్డి, చక్రధర వీరారెడ్డి, గోవిందరెడ్డి, కిషన్‌రావు, రాధారెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి: అర్వపల్లి శ్రీయోగానందలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం హంస వాహన సేవ నిర్వహించారు. స్వామిఅమ్మవార్లను హంసవాహనంపై ఊరే వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అర్చకులు రాంబాబు, పవన్, మోరపాక సత్యం, జేరిపోతుల సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.